
## చంద్రబాబు రాజకీయ కుటుంబంలో పవన్ దత్తపుత్రుడే

ప్రొద్దుటూరు అక్టోబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి చంద్రబాబు రాజకీయ కుటుంబంలో పవన్ దత్తపుత్రుడేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి పార్టీ పటిష్టత కోసం, విధి విధానాలు, జెండా అజెండా లతో పార్టీని బలోపేతం చేసిన దాఖలాలు లేవన్నారు. కేవలం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నదే పవన్ సంకల్పం అన్నారు. పవన్ మూడు పెళ్లిళ్లపై మాట్లాడుతూ తనకు మొదటి భార్య వర్కౌట్ కానందు వల్లే రెండవ పెళ్లి చేసుకున్నానని, అది కూడా వర్కౌట్ కాలేని కారణంగా మూడవ పెళ్లి చేసుకున్నానని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 2014, 2019 ఎన్నికలలో చంద్రబాబుతో ప్యాకేజీ మాట్లాడుకుని ప్యాకేజీ స్టార్ గా నిలిచాడని ఎద్దేవా చేశారు. పవన్ సహనం కోల్పోయి151 మంది వైసీపీ ఎమ్మెల్యేలను కలిపి దుర్భాషలాడటం సమంజసం కాదన్నారు. ప్రజా క్షేత్రంలో నాయకులుగా ఉన్నప్పుడు ఎంతోమంది అనేక విమర్శలు చేస్తారని, అలాంటి విమర్శలను తట్టుకోలేని వాడు ఎలా నాయకుడు అవుతాడని ప్రశ్నించారు. మీరందరూ కలిసి యుద్ధం చేసిన జనం అభిమానం జగన్ వైపు ఉన్నంతవరకు ఏమీ చేయలేరన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరుకూటి ఓబులరెడ్డి కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులు పెనుబాల విజయ్‌కుమార్

కడప కార్పొరేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:



రక్షణ స్వచ్ఛంద సంస్థ, జైభీమ్ మాల మహాసేన పల్లెకొండు సంపత్, చైతల్యల ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ పెనుబాల విజయ్‌కుమార్ జన్మదిన సందర్భంగా ఆర్టీసీ బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు డా.సొహైల్, పెనుబాల మౌనికమ్మ, పెనుబాల బిఉవేంద్ర పాల్గొని అన్నదానం చేశారు. ప్రేమాలయం ఆధరణ ఆల్‌షిపా వసతి గృహంలో అల్పాహారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పెనుబాల విజయ్‌కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వరల్డ్ రికార్డు కూడా సొంతం చేసుకున్నారని ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ వినోద్ కుమార్, జాషువా, లక్ష్మీనారాయణ, మనోజ్‌కుమార్, సుబ్బరాయుడు, శ్యాంసన్ పాల్గొన్నారు.

## అండర్-19 టెన్నీస్ పోటీలలో గోల్డ్‌మెడల్

కడప కార్పొరేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి అండర్-19 కేంద్రీయ విద్యా కళాశాలల టెన్నీస్ పోటీలలో రాష్ట్రం నుంచి జిల్లాకు చెందిన క్రీడాకారుడు షేక్ నూరుల్ హుదా బంగారు పతకం సాధించినట్లు విష్ణు టెన్నీస్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన షేక్ నూరుల్ హుదా జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న నలుగురు క్రీడాకారు లలో ముగ్గురు క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారు కాఆ, నూరుల్ హుదా కడప జిల్లా క్రీడాకారుడు కావడం గర్వకారణమని తెలిపారు.

## గర్భవతులు, పిల్లల నమోదు పెంచాలి

దువ్వూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



మండల పరిధిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో గర్భవతులు, పిల్లల నమోదును పెంచి సక్రమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.ఖాదర్‌వల్లీ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి రికార్డులు, కాన్పుల గదిని, ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన కుటుంబ డాక్టర్ విధానం ప్రారంభం అవుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రజలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అంటువ్యాధులు, కాని వాటిపై సర్వే నిర్వహించాలన్నారు. కుష్టు, క్షయ వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు అందేలా చూడాలని తెలిపారు. జిల్లా ఫిజియో డా.మనోహర్ మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీ నుంచి కుష్టువ్యాధి గ్రస్థులపై సర్వే నిర్వహిస్తామని, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు స్పర్శ లేని పొడలు ఉన్న వాటిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఎంఒ శ్రీనివాసులు, శంకర్, వైద్యసిబ్బంది శివరామయ్య పాల్గొన్నారు.

## పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలి

దువ్వూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో 2022-23 ఉపాధి హామీ పథకం కింద పనుల ప్రణాళికల పనులు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో సోషల్ ఆడిట్ జరుగుతుందని, గత ఏడాది జరిగిన పనులపై గ్రామాల్లో సామాజిక బృందం తనిఖీ చేస్తారని అందువల్ల వాటికి సంబంధించిన రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు, రైతులకు అవసరమైన పనులు గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 7 రకాల రికార్డులు ఉంటాయని వాటిని సక్రమంగా నిర్వహించా లన్నారు. సమావేశంలో ఏపీవో రామచంద్రారెడ్డి, ఈసీ విజయ్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

దువ్వూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:

మండల పరిధిలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు తమ గ్రామ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయంలో అందరూ మాజరై ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందువల్ల పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. వివిధ అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిబి రోగులను పౌష్టికాహారం అందజేత

మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలోని టిబి రోగులకు బుధవారం దాతల సహకారంతో పౌష్టికాహార పదార్థాలను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ఆంజినేయులు మాట్లాడుతూ టిబి రోగులకు దాతల సహకారంతో పౌష్టికాహారం అందజేశామన్నారు. ఆర్ఎంఒ దివాకర్ మాట్లాడుతూ నిక్షయ్ మిత్ర కార్యక్రమం ఇండియాలో 2022 సెప్టెంబర్ 9న ప్రారంభించడం జరిగిందన్నారు. టిబి వ్యాధిగ్రస్థులు ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులను వాడాలని సూచించారు. స్వచ్ఛందసంస్థల తమ బాధ్య తగా పేదరికంతో ఉన్న టీబి రోగులను అవసరమైతే దత్తత తీసుకుని సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో అసుపత్రి సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## విద్యాబోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

పీలేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



నూతన విద్యాభోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డిప ఈఓ ఎం.ఆనందరెడ్డి పరిశీలకుగా ఈ కార్యక్రమాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, పాఠాంశ్య బోధనల్లో మెలుకువలుపై శిక్షన ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జయమ్మ, విజి.నటరాజు, రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాసులురెడ్డి, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీహరి, సిఆర్‌పిలు మురళీధర్‌రాజు, మాధవి, అశోక్ పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు హాజరు

పీలేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

ప్రభుత్వ డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థులు తరగతులకు నేటినుంచి హాజరు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.సుధాకర్‌రెడ్డి నేడొక ప్రకటనలో కోరారు. ఆన్‌లైన్‌లో అడ్మీషన్లు పొందిన విద్యార్థులకు గురువారం నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన

పీలేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



కడపరోడ్డులోని భాస్కరనేత్రాలయ ఆసుపత్రి,డాక్టర్స్ హెల్త్‌కేర్ సర్వీసెస్ సంయుక్త ఆధ్వర్యంలో అయ్యప్పరెడ్డి కాలనీలో జడ్పిహైస్కూల్‌లో బుధవారం ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయించారు. వారికిగల కంటి సమస్యలపై నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయమ్మ, మధులత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత పర్యావరణానికి నడుం బిగించాలి

వేంపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త :



కాలుష్య రహిత పర్యావణానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని వేంపల్లె వైఎస్ ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కోరారు. వేంపల్లెలో బుధవారం ర్యాలీని ప్రారం భిస్తూ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర మాట్లాడుతూ పర్యావరణానికి, మానవ సమాజానికి ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, నిర్మూలన ఆవశ్యకతను తెలిపారు. తదుపరి విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి సర్వజన ఆసుపత్రి, బస్టాండు కూడలి, ఎస్సీ కాలనీల్లో 40కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఓబుళరెడ్డి, అధ్యాపకులు అరవింద్, ప్రసాద్, రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

కొండాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండాపురం మండలంలోని సుగమంచిపల్లె పునరావాసం కేంద్రంలో, దత్తాపురం గ్రామంలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. అలాగే ప్రజలు అధికారులతో కానీ, సచివాలయ సిబ్బందితో కానీ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. అలాగే ప్రజలకు నవరత్నాల్లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల్లోని పథకాలు ఎవరికైనా రాకుండా ఉంటే సచివాలయ సిబ్బందిని అడిగి కారణాలు తెలుసుకుని పరిష్కరించారు. ఎన్నికలకు ముందు గండికోట ప్రాజెక్టు కింద మొదటి విడత మునక గ్రామాలకు రూ.3.25లక్షలు పునరావాస ప్యాకేజీ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. అదే విధంగా రెండో విడత గ్రామాలైన కొండాపురం, తదితర గ్రామాలకు ఇచ్చామని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలోనే ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు నిరంజన్‌రెడ్డి, దత్తాపురం వాసుదేవరెడ్డి, దత్తాపురం శేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, పొట్టిపాడు రాజనరసింహారెడ్డి, జడ్పీటీసీ భర్త శేఖర్, మండల ఉపాధ్యక్షుడు రేగడిపల్లె చంద్రశేఖర్‌రెడ్డి, అల్లం సత్యం, వాసుదేవరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

పులివెందుల, అక్టోబరు 19, ప్రభాతవార్త :



జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను వైఎస్ఆర్‌సీపీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకుడు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి దగ్ధం చేశారు. ఈ సందర్భం గా జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అర్థరహిత వ్యాఖ్యలు చేయడం మాను కోవాలని తెలిపారు. జనసేన మీటింగ్‌లో పవన్‌కల్యాణ్ చెప్పు చూపిస్తూ మాట్లా డడం సమంజసం కాదన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులపై వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని తెలిపారు. ఒక పార్టీకి నాయకుడిగా వ్యవహరిస్తూ ఈ విధంగా మాట్లాడడం తగదన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు రసూల్, రాజేష్, చంద్రమౌలి, నాగ రాజు, మహి, వంశీ, సాయి, ప్రతాప్, హనీఫ్, యోహాన్ పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు న్యాయం జరిగేలా చూడాలి..



వల్లూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:

ప్రజలు న్యాయం కోసం గ్రామ స్థాయిలో ఉన్న సచివాలయాలకు వచ్చే బాధితులకు ప్రతి ఒక్కరికీ మహిళా పోలీసులు న్యాయం జరిగేలా చూడాలని డీఎస్పీ వెంకట శివారెడ్డి అన్నారు. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల సచివాలయాలకు కడప డీఎస్పీ సందర్శించారు. బుధవారం వల్లూరు మండలంలోని లేబాక గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. అలాగే మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీవెంకట శివారెడ్డి మాట్లాడుతూ దిశా యాప్‌ను ప్రతి మహిళలు, యువతుల వద్ద ఉండేలా చూడాలని వారి వద్ద ఉండడం వల్ల ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఈ దిశ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం తెలియజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎస్సై విష్ణు, మహిళా పోలీసు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటి చైర్మన్

రామాపురం.అక్టోబర్ 19 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన రెడ్డిని లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాధరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వంఇటీవల విశ్వనాధరెడ్డిని మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. తన ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా కోరడానికే ఆయనను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిని మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాధ రెడ్డి ఘనంగా సన్మానించారు. తనను మార్కెట్ చైర్మన్‌గా నియమించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల జడ్పిటిసి, ఎంపిపి, సర్పంచ్‌లు మాజీ ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. అనంతరం మండలంలోని స్టోన్ క్రషర్ యజమానులు మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిని, విశ్వనాధరెడ్డిని పుష్పగుచ్చాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, కసిరెడ్డిగారిపల్లె ఉప సర్పంచ్ మామిళ్లశివయ్య, కంకర మిషన్ యజమానులు ఎల్లారెడ్డి, చెన్నారెడ్డి రామసుబ్బారెడ్డి, రఘునాధరెడ్డి, హరినాథ్, శివ, వేణు, రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలు

రామాపురం.అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగులో మంగళ, బుధ వారాలలో రెండు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు నిర్వహించినట్లు పాఠశాల హెడ్ మాస్టర్ సుజాతమ్మ, పీడి నరేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ 14, 17 క్రీడలకు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల నుంచి విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ పాఠశాలలో కబడ్డీ, కోకో, త్రోబాల్, వాలీబాల్, బాట్మెంటన్, యోగ, సెటిల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, క్రీడలు నిర్వహించామన్నారు. ఇక్కడ ఎంపికయిన విద్యార్థులను నియోజకవర్గం స్థాయిలో ఈ నెల 20 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో 24 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు క్రీడలను నిర్వహిస్తున్నారన్నారు.కార్యక్రమంలో పాఠశాల పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హసనాపురం శివాలయంలో నూతనకమిటి ఏర్పాటు

రామాపురం.అక్టోబర్ 19 ప్రభాతవార్త



హసనాపురం పంచాయతీ పరిధిలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం 10 గంటలకు శివాలయం అభివృద్ధి ఏర్పాటు చేయడానికి ట్రస్ట్ కమిటి సభ్యులుగా నమోదు చేసుకోవడానికి సభ్యత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి పనులకు చేయుటకై శివాలయం పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి కమిటి సభ్యులు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కమిటికి భక్తులు సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు చలమారెడ్డి, ఇండియన్ గ్యాస్ సుబ్బారెడ్డి, నాగార్జున, విజయలక్ష్మీ, చింతల శ్వేత పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై వెంటనే చొరవ చూపండి

రామాపురం.అక్టోబర్ 19 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారానికి గ్రామ సచివాలయ అధికారులు వెంటనే చొరవ చూపి వెంటనే పరిష్కరించాలని ఎంపిడివో హైదర్‌వల్లి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు గోపగుడిపల్లె కసిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయాలను బుదవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని సంక్షేమ పథకాలు అమల్లో సచివాలయం ఉద్యోగాలదే కీలక పాత్ర అన్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నాగమణి, నాగేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల విస్తృత తనిఖీ స్పెషల్ డ్రైవ్

రామాపురం.అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్ తెలిపారు. రామాపురం మండలంలో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో వాహనాలు పట్టుబడి ప్రభుత్వానికి డబ్బు చెల్లింద కుండా ఉండిపోయిన వారు ఈ తనిఖీలలో వాహనం పట్టుబడితే కచ్చితంగా పాత డబ్బులతో పాటు ప్రస్తుతం వాహనానికి వేసిన చలానాల్లో కూడా పూర్తి చేసే ఉద్దేశ్యంతో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్ఐ జయరాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయచోటి నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

రాయచోటి టౌన్.అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాయచోటి నుంచి అరుణాచలం పట్టణా నికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బుదవారం నాడు ఆర్టీసి డిఎం ధనుంజయ్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ కార్తీక మాసోత్స వాన్ని పురష్కరిం చుకుని ప్రత్యేకంగా అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీస్‌లను ఈ నెల 30వ తేదీన నవంబర్ 6, 7, 13, 20వ తేదీలలో ప్రత్యేక సర్వీస్‌లు అందు బాటులో ఉంటాయని ఆయన తెలియజేశారు. టికెట్ ధరలు పెద్దలకు 830 రూపాయలు, పిల్లలకు రూ.600లు చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## తల్లిబిడ్డ ఆరోగ్యమే లక్ష్యం: సిడిపిఓ

సంబేపల్లె.అక్టోబర్ 19 ప్రభాతవార్త



తల్లి బిడ్డ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు సిడిపిఓ శశికళ తెలిపారు. బుధవారం మండలంలోని ఎగువ నల్ల గుట్టపల్లె ఎస్ సోమవారం రెడ్డి వారిపల్లె గ్రామంలో వడ్డిపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పిల్లలకు పౌష్టికాహారం విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్యకరంగా ఉండేందుకు పౌష్టికాహారంతో పాటు పలు సూచనలు సలహాలు అందించాలన్నారు. యూనిఫాం తప్పకుండా ధరించాలని ధరించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు రూపారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీలలో వడ్డెరలపై దోపిడీ అరికట్టాలి

రాయచోటి.అక్టోబర్ 19 ప్రభాతవార్త



దశాబ్దాలుగా క్వారీలలో రాళ్లు కొడుతున్న వడ్డెరలను దోపిడి నుంచి కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజాసా వ్యమ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ ఏపి వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతీ శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డెయ్య డిమాండ్ చేశారు. బుదవారం ఆయన రాయచోటి చుట్టుపక్కల ఉన్న రాళ్లు కొట్టే క్వారీలతో మాట్లాడారు. వడ్డెరల స్వాదీనంలో ఉండవలసిన క్వారీలు కొంతమంది ఉన్నత వర్గాల వారు స్వాదీనంలో ఉంచుకుని వడ్డెరలకు కొంత డబ్బు ముట్టచెప్పి బానిసలుగా మార్చుకుని ఒక ట్రాక్టర్ పునాది రాళ్లను కేవలం 2500 రూపాయలకు మాత్రమే వడ్డెరలకు చెల్లించి బయట 8000 రూపాయలకు ఉన్నత వర్గాల వారు సొమ్ము చేసుకుంటున్నారని ఆరో పించారు. ఆయన వెంట నాగార్జున, రామక్రిష్ణ, శ్రీరాములు, ప్రభాకర్ ఉన్నారు.

## జగనన్న పాలనలో ఇంటింటా నవరత్న కాంతులు

గాలివీడు.అక్టోబర్ 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మూడేళ్ల పాలనతో ఇంటింటా అందిస్తున్న నవరత్న సంక్షేమకాంతులు విరాజిల్లుతున్నాయని వైఎస్సార్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం గాలివీడు మండలం గాలివీడు 2 సచివాలయం పరిధిలోని పల్లెల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా సింగిల్ విండో అధ్యక్షుడు వేద మూర్తి రెడ్డి, ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యదు బూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, మైనార్టీ నాయకుడు ఖాదర్ మోహిద్దీన్ (ఎస్ కె) లతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి గుమ్మా అమర నాధరెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, ఉమ ప్రభాకర్, ఎంపిటిసి మోడెం సరస్వతి, మాజీ ఎంపిటిసిలు సగినాల శ్రీనివాసులు, చిన్నరెడ్డి, కృష్ణ య్య, వాటర్‌షెడ్ చైర్మన్ రమణారెడ్డి, మైనార్టీ యువనాయకుడు, నిజాముద్దీన్ నాయకులు పాల్గొన్నారు.

## టీబీ పేషంట్‌లను దాతలు దత్తత తీసుకోవాలి

-అడిషనల్ డిఎం అండ్ హెచ్ వో పి.శైలజ

రాయచోటి రూరల్.అక్టోబర్ 19 ప్రభాతవార్త



టిబి పేషెంట్‌లను మానవతా దృక్పదంతో దాతలు దత్తత తీసుకోవాలని అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో శైలజ అన్నారు. బుధవారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు టీబి నిర్ధారిత రోగులకు దాతల సహకారంతో పౌష్టికాహార పదార్థాలను చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి టిడి ముక్త్ భారత్ నిక్షయం మిత్ర కార్యక్రమంలో భాగంగా నిశ్చయమిత్ర కార్యక్రమం ఇండియాలో సెప్టెంబర్ 9వ తేదీ 2022 న ప్రారంభించడం జరిగిందన్నారు. టీబి వ్యాధికి ఇండియాలో ఎక్కువ మంది ఆ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. టీబీ పేషెంట్‌లను స్వచ్ఛంద సంస్థలు సేవ గుణము కలవారు ఆరు నెలలు లేదా ఒక సంవత్సరం పాటు అలాంటి వారిని దత్తత తీసుకుని నిశ్చయ వెబ్‌సైట్ నందు నమోదు చేసి పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. దాతలు రాయచోటి అమీన్ నర్సింగ్ హోమ్ డాక్టర్ నజమియా బిజెపి పట్టణ అధ్యక్షులు నిర్మల కుమార్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రఫీ చంద్రమోహన్ కలిసి పదిమంది టిబి పేషెంట్‌లకు పౌష్టికాహారం అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిస్టిక్ టిబి సిబ్బంది శ్రీనివాసులు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిపల్లెలో పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు

ఓబులవారిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు పంచాయతీలోని పాపిరెడ్డిపల్లె గ్రామంలో ఎండీవో విజయారావు స్వయంగా పైపులైను లీకేజీలను మరమ్మతులు చేయించారు. పైపులైను లీకేజీలు ఉండడంతో స్పందనలో వచ్చిన వినతులకు స్పందించి ఆయన పైపులైను లీకేజీ మరమ్మతులు చేయించారు. కార్య క్రమంలో అధికారులు సెక్రటరీ శివ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపాలి

– మండల సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులకు నోటీసులు జారీ

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపాలని లక్కిరెడ్డిపల్లె మండల సమావేశంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి మండల సమావేశంలో అధికారులకు సూచించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో సభాభవనంలో జరిగిన మండల సమావేశానికి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ అంబాబత్తిన లక్ష్మీదేవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం శాఖల వారీగా అధికారులతో రివ్యూ చేశారు. ప్రతి ఒక్కరూ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందజేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలన్నారు. రబీకి ఎక్కువగా మంజూరయ్యేలా చొరవ చూపుతామని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. జేజేఎం ద్వారా జగనన్న కాలనీలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం బోర్లు వేయడం జరుగుతోందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్ తెలిపారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందించడం జరుగుతోందన్నారు. మండల సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి సూచించారు. రోడ్డు విరణ పనుల్లో భాగంగా మూడురోడ్ల కూడలిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయుటకు తీర్మాణం చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఎంపీడీవో వెంకట రామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, నాగలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు రామసుబ్బమ్మ, ఉదయగిరి, ఎల్లమ్మ, లక్ష్మీనారాయణ, దస్తగిరి, సర్పంచులు రమణయ్య, వెంకట నారా యణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణుల పౌష్టికాహారం పక్కదారి

ఓబులవారిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్యంగా ఉండేం దుకు నిరుపేదలైన వారికి పౌష్టికాహారం కోట్లాది రూపాయలు వెచ్చించి అందిస్తున్నా అవి అర్హులకు అందని ద్రాక్షలాగే మారుతూ అంగన్‌వాడీ నిర్వా హకులు కొందరు స్వలాభాలకు లోనై ధనార్జనే ధ్యేయంగా గర్భవతులకు అందించాల్సిన పౌష్టికాహారమైన గుడ్లు, పిండి పదార్థాలు ప్రైవేటు దుకాణాలకు సరఫరా చేస్తుండడంతో ఒక్క సారిగా ఈ వ్యవహారం ఓబులవారిపల్లె ఓ ప్రైవేటు స్వీట్ల బేకరీలో దర్శనమిచ్చాయి. వీటిని కొందరు పాత్రికేయులు పసిగట్టి సంబంధిత అధికారులకు తెలిపారు. పేదలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి మళ్లించి పేదల నోళ్లు కొట్టి పొట్టనింపుకోవడం సిగ్గుచేటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టి సారించి అన్ని విధాలా అర్హులకు అందేలా చూడాలని లబ్ధి దారులు కోరుతున్నారు.

## వాహనదారులు జరిమానాలను వేగవంతంగా కట్టండి : సిఐ

రైల్వేకోడూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త



వాహనదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులకు వేసిన జరిమానాను వేగవంతంగా కట్టాలని రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రైల్వేకోడూరు మండలంలోని గంగరాజు పురం ప్రధాన రహదారి వద్ద వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎవరైనా మద్యం తాగి లేదా వాహన పత్రాలు లేకుండా తిరిగితే జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జరిమానాలు విధిస్తామని ఆయన అన్నారు. ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యంతో ఈ వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చేయూత పథకం ద్వారా ఆర్థికసాయం

బి.కొత్తకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 3012 మంది మహిళలకు వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.18,500 ప్రకారం రూ.5.65కోట్లు చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతి నిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, సింగిల్‌విండో చైర్మన్ తిరుమల అమర్‌నాథ్, జడ్పీటీసీ రామచంద్ర, తహసీల్దార్ ధనంజయులు, ఎంపీడీవో శంకరయ్యలు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి వైసీపీ ప్రభుత్వం నవరత్నాల ద్వారా అర్హులైన వారందరికి నేరుగా నిధులు అందజేస్తున్నారన్నారు. మండలంలో పల్లెపల్లెకూ సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంభనే ధ్యేయం

కురబలకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జగనన్న ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకాన్ని అమలు చేస్తొందని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. వరుసగా మూడవ ఏడాది మండలంలోని 2500మంది మహిళలకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన వారికి రూ.18750లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మహిళలు ఈనిధులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

## నేడు ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం

కురబలకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

బాల్యవివాహాలు నిర్మూళనపై గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎంఈఓ, విఆర్‌ఓలు, గ్రామ సెక్రటరీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని తహశీల్దార్ కోరారు.

## ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తొందని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డు బాకావానితోట సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో నెలకొన్న ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో కౌన్సిలర్ పాకాల శంకరమ్మ, పాకాల హరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీళ, వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కల్వర్టు సమస్యను పరిష్కరించండి

### ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు విన్నపం

మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



రెండు వార్డు ప్రజలకు ప్రధాన కల్వర్టు అయిన బాకావానితోపు కల్వర్టు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు వార్డు ప్రజలు విన్నవించారు. బుధవారం వార్డులో జరిగిన గడప గడప కార్యక్రమంలో కల్వర్టు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. బాహుదానది ఒడ్డున ఉన్న ఈ కల్వర్టు ఇరిగేషన్ పరిధిలో ఉండడం వల్ల మరమ్మత్తులకు నోచుకోలేకపోతోందని ప్రజలు విన్నవించారు. 15వ వార్డు కౌన్సిలర్ పాకాల శంకరమ్మ, పాకాల హరిలు సమస్యను ఎమ్మెల్యేతో పాటు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో రెండు వార్డు ప్రజలకు రాకపోకలకు పూర్తిగా అంతరాయం కలుగుతోందని వెంటనే నూతన కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలన్నారు.

## ఆదిత్య కళాశాల విద్యార్థులచే క్లీన్ అండ్ గ్రీన్

మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బుధవారం క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. రూరల్ మండలంలోని బండ్లపల్లె, చంద్రమాకులపల్లె గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వై.అరుణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు క్లీన్ అండ్‌గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన

### చెత్తవేయరాదంటూ ప్లెక్సీలు ఏర్పాటు

మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం 22, 27వ వార్డుల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీళలు పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో క్లాప్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగుదలకై తడి, పొడిచెత్తలను వీధుల్లో వేయకుండా నేరుగా మీ ఇంటివద్దకు వచ్చే వాహనాల్లో వేసి సంబంధిత రుసుం చెల్లించాలని తెలిపారు. చెత్తవేసే స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి చెత్తవేయరాదంటూ ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ కరీముల్లా, మెబీనా, సలీంలు పాల్గొన్నారు.

## డెంగీ వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



పట్టణంలో విజృంభిస్తున్న డెంగీ వ్యాప్తి చెందకుండా వైద్యసిబ్బందే అడ్డుకట్ట వేయాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ తెలిపారు. రూరల్ మండలంలోని కొండామర్రిపల్లెలో ఇటీవల డెంగీ కేసులు నమోదు కావడంతో బుధవారం మదననపల్లెకు వచ్చిన జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ వైద్యసిబ్బందితో వెళ్ళి, పట్టణ గ్రామాల్లో వైద్యచర్యలు చేపట్టారు. కొండామర్రిపల్లెలో నీటి తొట్టెలు, సంపులను పరిశీలించి పేడదిబ్బలు, మురుగునీటి కాల్వల్లో దోమల లార్వా ఉత్పత్తి కాకుండా క్లోరిన్ పిచకారి చేయించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలని సూచించారు. మలేరియా అధికారి వెంట మలేరియా సబ్‌యూనిట్ అధికారి గఫూర్, వైద్యసిబ్బంది ఉన్నారు.

## లంపి చర్మవ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

### పశువైద్యసహాయ సంచాలకులు వెంకటమునినాయుడు



కలికిరి, అక్టోర్ 19 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పశువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడిపసువులకు వేస్తున్న లంపి చర్మవ్యాధి నివారణ టీకాలను రైతులు పాడిఆవులకు వేయించుకోవాలని కలికిరి ప్రాంతీయ పశువైద్యశాఖ సహాయసంచాలకులు డాక్టర్ కె.వెంకట మునినాయుడు అన్నారు. బుధవారం కలికిరి పశువైద్యకార్యాలయంలో లంపి చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్ రెడ్డిచే ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటమునినాయుడు మాట్లా డుతూ మూడునెలల వయస్సుగల దూడలకు తప్పా మిగిలిన అన్ని పశువులకు ఈ టీకాలను వేయడం జరుగతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులు చర్మంపైన బొబ్బలురావడం, పుండుపడటం, తీవ్రజ్వరం రావడం, ఆహారం మాని వేయడం జరుగి మృతిచెందే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లోని పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బంది టీకాలు వేస్తారని పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు గిరినాథ్‌రెడ్డి, పాలెం పసువైద్యులు రాజ్‌కుమార్, ఏహెచ్‌ఏ దళపతిలు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు: సిఐ

కలికిరి, అక్టోర్ 19 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి కేసులు నమోదై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వాల్మీకిపురం సిఐ సురేష్ విద్యార్థులకు సూచించారు. బుధవారం కలికిరి జేఎన్‌టియు కళాశా లలో ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కంటున్న కలలను నిరాశపరచకుండా వారి ఆశయాలను నెరవేర్చేదిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ సుభాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ లేవుట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి

వాల్మీకిపురం,అక్టోబర్ 19 ప్రభాతవార్త

అక్రమ లేవుట్లపై ప్రజలకు అవగా హన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై వుందని అని టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చింతపర్తి గ్రామ పంచాయితి కార్యాలయానికి విచ్చేశారు. సోమవారం పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ మహిత,ఆమె భర్త శేషాద్రి రెడ్డిపై వైసిపి నాయకులు దాడికి పాల్పడిన సంఘటన గురించి అడిగి తెలుసుకొన్నారు.అనంతరం కాంతరాజులు శెట్టి మిషన్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాలపై మాట్లాడితే దాడులు చేస్తారా,ఇదేనా మంచి పాలన ప్రగల్బాలు అని విమర్శించారు.రాష్ట్రంలో అధికారి పార్టీ నాయకులు కార్యకర్తలు దౌర్జాన్యాలు ఎక్కువైయ్యాయని విమర్శించారు.ఎక్కడ చూసిన భూ కబ్జాలు,సారా,ఇసుక,మైనింగ్ వ్యాపారాలు సాగిస్తున్నారు.దీనిపై మాట్లాడితే వారిపై దాడులు.అక్రమంగా భూఆక్రమణ చేసుకోవడం,అధికారం వుంది కదా అని,అక్రమ లేవుట్లు వేయడం ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటి చైర్మెన్ కంభం నిరంజన్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి వలిగట్ల వెంకట్రమణ,రాజంపేట ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మూని వెంకట్రమణ,కృష్ణా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బొక్కసం రామకృష్ణ,మండల మైనార్టీ సెల అధ్యక్షులు చాను,సయ్యద్ బాష, నాయకులు కోసూరి చంద్రమౌళి, రమేష్, పివి నారాయణ,కాంతరాజులు శెట్టి,ఉత్తా రెడ్డి,భాస్కర్‌రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఆర్ శ్రీనివాసులు,బాస్కర్,చిరంజీవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరి శివార్లలోనే టపాసుల విక్రయాలు జరపాలి

జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



రానున్న దీపావళి పండగ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో టపాసుల అమ్మకాలు చేపట్టాలని టపాసులు అధిక ధరలకు అమ్మకుండా చూడాలని, నాణ్యత లేని నాసిరకపు టపాసులు అమ్మకాలను నియంత్రించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, సీఐటీయూ పట్టణ నాయకులు దాసరి విజయ్ తెలిపారు. బుధవారం తహసీల్దారు కార్యాలయం నందు తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ టపాసుల విక్రయాలు ఊరి శివార్లలో ఏర్పాటు చేయాలన్నారు. నిషేధిత అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు.

## సులభ పద్దతిలో విద్యాబోధన

చక్రాయపేట, అక్టోబర్ 19ప్రభాతవార్త:



సులభ పద్దతిలో విద్యాబోధన జరగాలని ప్రొద్దుటూరు ఉపవిద్యా శాఖాధికారి వి. నాగరాజు పేర్కొన్నారు. చక్రాయపేట మండలం వనరుల కేంద్రంలో జరుగుతున్న టీచింగ్ వ్రాటింగ్ లెవల్ శిక్షణా కేంద్రాన్ని బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు సులభ పద్దతిలో విద్యాబోధన చేసినప్పుడు అర్థం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం. రవీంద్రనాయక్, రిసోర్స్ పర్సన్లు జి. శివారెడ్డి, బి. రామాంజనేయులు, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 19ప్రభాతవార్త:



పోరుమామిళ్ళలోని ప్రభుత్వ పాఠశాలలో మదర్ థెరిసా ఫౌండషన్ ఆధ్వర్యంలోని బ్లెస్డ్ బ్రయాన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మౌనిక రెడ్డి, డాక్టర్ సత్యలచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మా చిత్తా బ్రదర్స్ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న బ్లెస్డ్ బ్రయాన్ హాస్పిటల్ నందు నూతనంగా చిన్న పిల్లల విభాగాన్ని ప్రారంభించామని అంతేకాకుండా ప్రతి ఆదివారం స్పెషలిస్ట్ డాక్టర్‌లను దూర ప్రాంతం నుంచి పిలిపించి చికిత్సలు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులను పరీక్షించి అవసరమైన పిల్లలకు వారికి కావలసిన ముందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఉపాధ్యాయులు

## ఉరి శిక్ష పడిన నిందితుడి కేసు విచారణలో

### కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఏఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 19, ప్రభాతవార్త:

తల్లి, చెల్లి, తమ్ముడిని హత్య చేసిన కరీముల్లాకు బుధవారం ఉరి శిక్ష జడ్జీ విధించారు. ఈ సందర్భంగా కేసు విచారణాధికారులు బి.మధుసూదన్‌గౌడ్, ఎన్‌వీ నాగరాజు, కె.రాజారెడ్డి, సీఐ ప్రొద్దుటూరు వన్‌టౌన్ పీఎస్ రాజారెడ్డి, ఎస్సై మరియు కేసులో సహకరించిన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రహ్మతుల్లా, కానిస్టేబుళ్లు రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీనారాయణలను ఏఎస్పీ ప్రేరణ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి రివార్డుల అందేలా సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.

## రూ.10.30 కోట్లు రుణాలు ఇప్పించాం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె సహకార సంఘం తరుపున రూ.18.,30 కోట్లను రైతులకు రుణాలు ఇప్పించామని సింగల్ విండో అధ్యక్షుడు నేర్సుపల్లి ఎర్రంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె సొసైటీ కార్యాలయంలో మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, ఎర్రంరెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో 12 పంచాయతీలకు గాను ఇప్పటి వరకు మద్దిరేవుల సొసైటీ తరుపు, రూ.10.30 కోట్లు మద్దిరేవుల సహకార సంఘం తరుపున రూ.10 కోట్లు రుణాలు రైతులకు ఇప్పించామన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సొసైటీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2006 నుంచి మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి గడికోట కుటుంబ సహకారంతో సహకార సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు సిద్దక రామ చంద్రారెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్ పిచ్చిపాల ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వైద్యులు రోగులకు దైవంతో సమానం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



డాక్టర్లు రోగులకు దైవంతో సమానమని డీసీహెచ్ఎస్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డా.సతీష్‌కుమార్ చెన్నూరుకు బదిలీ అయిన సందర్భంగా బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీహెచ్ఎస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగిని పలకరించి తనకున్న జబ్బు విశేషాలు తెలుసుకొని మందులు ఇస్తే ఆ రోగి దైవంగా భావిస్తారన్నారు. బదిలీలు అనేవి ప్రతి ఒక్కరికి తప్పవని ఎక్కడైనా ప్రజలకు సేవ చేయాల్సిందే అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ ఛైర్మన్ విజయభాస్కర్, డా.నీలోఫర్ బేగం, డా.కీర్తిరెడ్డి, డా.జీవన్‌కుమార్, డా.సుభాషిని, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బీకేలో శనగలు పంపిణీ..

జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం పెనికల పాడు-1 మరియు నల్లబల్లె రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ నాయకులు అట్ల భాస్కర్ రెడ్డి, రామారెడ్డి, వెంకట కృష్ణా రెడ్డిలు శనగలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ శనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు శనగలను పంపిణీ చేస్తామని తెలిపారు. పంట సాగు చేసే ముందు రైతు ట్రైకోడెర్మా విరిడితో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. శనగ విత్తనాలు తతీసుకున్న రైతులు ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి రైతు సకాలంలో విత్తనాలను తీసుకొని వెళ్లి పొలంలో సాగు చేసుకోవాలని తెలిపారు. ఏవైనా నాసిరకం అని తెలిస్తే మాకు ఫిర్యాదు చేసినప్పుడు వాటిని పరిశీలించి అప్పుడు వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా గ్రామాల్లో ఎవరైనా బయటి వ్యక్తులు సంచరించి విత్తనాలు ఎరువులు, పురుగు మందులు అమ్మినట్లు తెలిస్తే మాకు ఫిర్యాదు అందిన వవెంటనే అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది పవన్‌కుమార్, నిహారిక, రవికుమార్‌రెడ్డి, గ్రామ వాలంటీర్లు స్వర్ణ, త్ర్యూష, ప్రశాంతి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ..

జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం ముద్దనూరు పట్టణంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి నట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించుకోవాలని ఎప్పటికప్పుడు రిజిష్టర్లను స్టాక్ వివరాలు అప్‌డేట్ చేసి పెట్టుకోవాలని డీలర్లకు సూచించారు. నకిలీలు మరియు అనుమతి లేని ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకొంటామన్నారు. ప్రతి డీలరు అమ్మిన ఉత్పత్తులకు ప్రతి రైతుకు నగదు రసీదు బిల్లులు ఇవ్వాలని సూచించారు. బిల్ పుస్తకాలు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు.

## విద్యార్థులపై భారాలు తగదు : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త:



జమ్మలమడుగు-తాడిపత్రి రూటు బస్సులలో విద్యార్థులకు బస్ పాసులు ఉన్న ఆర్టీసీ యాజమాన్యం ఆల్ట్రా బస్సుల పేరుతో ఒక్కొక్క పాసుపై అదనంగా రూ.10 వసూలు చేయడం సబబు కాదని విద్యార్థులకు అదనపు భారం అవుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆర్టీసీ డిపో మేనేజర్ రామ సుబ్బయ్యకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వినయ్‌కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు ఆర్టీసీ వారు రక రకాల పేర్లతో బస్సులు వేస్తూ అదనపు భారాలు విద్యార్థులపై వేయడం దారుణమన్నారు. ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులలో ఎక్కడా ఆపరు కనుక పాసులు చెల్లవన్నారు. కానీ ఆల్ట్రా బస్ అని ఛార్జీలు ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. అయితే ఆర్డినరీకి దేనికి తేడా ఏమిటన్నారు. కేవలం కాంట్రాక్టర్ల కోసమే ఇదంతా అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులపై అదనపు భారాలు తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను ప్రసాద్, నితీష్, తరుణ్, మురళీ, నరసింహ, పవన్, గౌతంలు పాల్గొన్నారు.

## నక్కోనిపల్లెలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త



మైలవరం మండలం నక్కోనిపల్లె పంచాయతీలో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి గ్రామంలోని యువకులు, మమిళలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వైసీపీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలోనూ, గ్రామాలలోనూ చేసిన అభివృద్ధి ఏమీ లేదని వివరించారు. వద్దిరాల దగ్గర ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ నిర్మిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయిందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడును సీఎం, నన్ను ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గోవింద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, రామ గోవిందు, తిరుమల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, రాయల్ కిరణ్, రాంభూపాల్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, చిన్న మద్దిలేటి, రాముడు నాయక్, ఓబులేసు, త్యాగరాజు నాయక్, వెంకట స్వామి నాయక్, సుబ్బ రాయుడు నాయక్, నడిపి ఓబులేసు, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## సెలవులో ముదివేడు ఎస్ఐ

### ఇన్‌చార్జ్ ఎస్ఐగా రామ్మోహన్

కురబలకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ముదివేడు ఎస్ఐ సుకుమార్ సెలవుపై వెళ్ళారు. దీంతో బి.కొత్తకోటకు చెందిన ఎస్ఐ రామ్మోహన్‌ను ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## ఒర్పు, నేర్పు, ధైర్యానికి మారుపేరు జగన్

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



హిమాలయ పర్వతాలలో ఎత్తైన శిఖరం లాంటి డాక్టర్ వైయస్సార్ ఆకస్మిక మరణాన్ని తట్టుకొని, తన తండ్రి మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను స్వయంగా వచ్చి ఓదారుస్తానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం బలవం తమైన సోనియా గాంధీని ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ పిల్లి అన్న లోకేష్ మాటలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం అధికారంలో లేనప్పుడు నరేంద్ర మోడీని రాష్ట్రంలో తిరిగితే అడ్డుకుంటామని , అధికారం చేపట్టగానే అదే నరేంద్ర మోడీ కాళ్లను పట్టుకున్న నీచ సంస్కృతి చంద్రబాబు ది కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా గతంలో తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్ గాంధీ వెంట నడిచిన నీచ సంస్కృతి చంద్రబాబుది అని విమర్శించారు. ఎంతో ధైర్యంగా ఎదుర్కొనే జగన్మోహన్ రెడ్డికి, అధికారం కోసం ఎవరి కాళ్లైనా పట్టుకునే చంద్రబాబు కి చాలా వ్యత్యాసం ఉందన్నారు. అలాంటి జగన్ మోహన్ రెడ్డిని ప్యాలెస్ పిల్లి అని ఎలా సంబోధిస్తావని ఆయన ప్రశ్నించారు. మొక్కవోడు దీక్షతో అక్రమ కేసులపై 16 నెలల జైలు జీవితం గడిపి అనంతరం ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 16 నెలల పాటు జనంతో మమేకమైన బహుదూరపు బాటసారి జగన్ అని పేర్కొన్నారు.

## బాల్ పురస్కార్ బిరుదుకు ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి, సాధికారత అధికారి 2022లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్‌పురస్కార్ అవార్డుకు గాను జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సాధికార అధికారి కడప వారి ఆహ్వానం మేరకు ఆదర్శ ప్రాయమైన పనులు చేసిన 18 సంవత్సరాల లోపు పిల్లల నుంచి ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అందులో భాగంగా డిసెంబరు 26, 2022లో వీర బాల దివాస్ అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించడం జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం ముఖ్య అతిథులతో అవార్డులు అందజేయడం జరుగుతుందది. ఇందుకు సంబంధించిన ఎలిజిబులిటీ క్రైటీరియా ఇతర వివరాలకు సంబంధించి అవార్డ్స్.గో.ఇన్ వెబ్‌సైట్ నందు చూడాలని కోరారు.

## అధికారిపై చర్యలు తీసుకోవాలని వినతి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:

బి.మఠం మండలం ఎంఈవో ప్రైవేటు స్కూళ్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ విద్యార్థి సంఘాలు అడిగిన ప్రశ్నలకు స్పందించడం లేదని సదరు అధికారి పై చర్యలు తీసుకోవాలని బుధవారం ఆర్జేడీ కార్యాలయంలో ఉన్న సూపరింటెండెంట్ డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల బయన్న మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్కూలుకు గుర్తింపు ఉందా లేదా అని ఎంఈవో సంప్రదించగా ఆయన మీరే వెళ్లి యాజమాన్యంని కనుక్కోండి అని వింతగా చెప్పడం హాస్యాస్పదమని ఒక మండల అధికారిగా ఉంటూ నాకు తెలియదని చెప్పడం చాలా సిగ్గుచేటన్నారు. ఒక మండల విద్యాశాఖాధికారి ఒక ప్రైవేటు పాఠశాలకు తొత్తుగా వ్యవహరిస్తూ విద్యా శాఖకే మచ్చ తెచ్చే విధంగా ఆయన ప్రవర్తిస్తున్నారన్నారు. తక్షణమే ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంఈవో కనుసన్నల్లో నడుస్తూ ఉన్న ఆ ప్రైవేటు పాఠశాలలు సీజ్ చేసి యాజామాన్యాల మీద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పన్నుల భారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దాం

### - సీపీఎం, సీపీఐ నేతల పిలుపు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 19, ప్రభాతవార్త:




నగరంలో విచ్చలవిడిగా విధిస్తున్న రక రకాల పన్నుల భారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కడప నగరంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్రను సీపీఎం కడప నగర కార్యదర్శి రామ్మోహన్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు కలిసి ఈనెల 27వ తేదీన జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పన్నుల భారాన్ని పెద్ద ఎత్తున ప్రజల మీద మోపుతోందన్నారు. ఈ భారాల కారణంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజానీకానికి మెరుగైన సేవలందించడంలో ఘోరం గా విఫలమైన ప్రభుత్వాలు భారాలు వేయడంలో ముందంజలో ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ నేపథ్యంలో 27న ఉదయం 10 గంటలకు కడప ప్రెస్‌క్లబ్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నగర ప్రముఖులు, మేధావులు, లాయర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు, వ్యాపార వాణిజ్య సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

## 25 మద్యం బాటిళ్లు స్వాధీనం : వ్యక్తి అరెస్ట్

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె సమీపంలోని దర్గా వద్ద బుధవారం ఓ వ్యక్తి మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా అతన్ని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద గల 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ప్రకృతి వైద్యం మంచి ఆరోగ్యకరం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ప్రకృతి వైదయం ఇప్పటి కాలంలో ఎంతో అవసరమని ఆయుష్ వైద్యులు నూర్ అలీషా, సౌభాగ్యలక్ష్మీలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలి కల గురుకుల పాఠశాలలో హర్ దిన్, హర్ ఘర్ ఆయుర్వేదం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆయుర్వేద ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేప, కానుగ, ఉత్తరేణి, గూడూచి తదితర మొక్కలను చూపి వాటి ప్రాముఖ్యతను, ఉపయోగాలను వివరించారు. చేతులు పరిశుభ్రత పద్ధతుల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయండి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:



15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని కలెక్టర్ గిరీష పీఎస్‌కు బుధవారం లక్కిరెడ్డిపల్లె సచివాలయం పర్యటనలో భాగంగా ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామ పంచాయతీ నిధులు మంజూరు చేయాలన్నారు. వచ్చే నిధులతో 40% కరెంటు బిల్లులకు సరిపోతుందని గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు ఇవ్వలేకపోతున్నామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకట రమణారెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మీరావలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాలలో పాల్గొననున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





విద్యుత్ దీపాలతో అలంకరించిన ఆది చెన్నకేశవ స్వామి దేవాలయం. ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి.

**బద్వేలు అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధతో పాటు పలువురు అధికారులు పాల్గొననున్నట్లు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణా రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2 కోట్ల 15 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ ప్రారంభోత్సవం, అలాగే ఆర్డీవో కార్యాలయం ప్రారంభోత్సవం మరియు కోటి రూపాయలు వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టిన ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయం, రూ.80 లక్షలు వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్, వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధాతో పాటు పలువురు వైకాపా నాయకులు హాజరవుతున్నారన్నారు. కావున నేడు జరగబోవు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, బూత్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలతో పాటు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. అనంతరం గురువారం ప్రారంభోత్సవం కానున్న పలు చోట్ల ఏర్పాట్లను మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణతో పాటు పలువురు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, వైస్ ఛైర్మెన్ పంగా చెన్నకృష్ణా రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటి పేరు మార్పును జగన్‌సర్కార్ నిర్ణయం ఉపసహరించుకోవాలి

### రెండో రోజుకు చేరిన తెలుగుదేశం రిలేదీక్షలు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త**



ఎన్టిఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్చేందుకు జగన్ సర్కార్ తీసుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్చడంపై తెలుగుదేశంపార్టీ చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజుకు చేరుకొన్నాయి. బుధవారం రిలే దీక్షల్లో వీరబల్లె, సుండుపల్లె, మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే వినూత్నంగా ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటిని ప్రారంభించి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి మహోన్నత నేత పేరుమీద స్థాపించిన యూనివర్శిటికి ఆయన పేరు మార్చడం సబబు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఎన్‌టిఆర్ యూనివర్శిటి అని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ వీరబల్లె మండల కమిటి అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, ప్రధాన కార్యదర్శి టి.సురేంద్ర, సుండుపల్లె మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, పార్లమెంట్ కమిటి ఉపాధ్యక్షుడు భగవాన్, సహాయరెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి పి.రామచంద్ర, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి నేతి రమేష్‌బాబు, బుట్టా బాబు, రాజంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు రెండు ఎద్దులు మృతి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 19ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళ మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి చల్లగిరిగల దమ్మనపల్లిలో పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతి చెందాయి. మృతి చెందిన ఎద్దుల విలువ రూ. 1,50,000. ఎద్దులు పిడుగుపాటుతో మృతి చెందడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అయ్యప్ప మహా సంగమాన్ని విజయవంతం చేయండి

**నందలూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త**

అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ నిర్వహించబోయే అయ్యప్ప మహాసంగమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచారసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏనుగుల బాలాంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 18 నుండి 20వ తేది వరకు విజయవాడలో నిర్వహిస్తున్న అయ్యప్ప మహాసంగంలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో శబరిమల ప్రధాన తంత్రి మహేశ్వరూ మోహనారూ, శబరిమల ముఖ్లీకాపురం మూన్‌మేల్ శాంతులు 25 మంది ఒకే వేదికపై వచ్చి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. 18వ తేది వాస్తు భలి, ప్రాంగణశుద్ధి కార్యక్రమాలు, 19న మహాగణపతిహోమం, నవగ్రహ హోమం, నవచండీహోమం, మృత్యుంజయ హోమం, సుదర్శన హోమం నిర్వహిస్తున్నట్లు, 19న రాత్రి అహోరాత్రం, అయ్యప్ప విలస్తు, 20న గణపతి హోమం, అయ్యప్పస్వామికి అభిషేకాలు, లక్షార్చన, రాత్రికి తంత్రీ మహేశ్వరూ మోహనారూ, మహాపడి పూజ, అనంతరం పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎబిఎపి జిల్లా అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివశంకర్, మండల అధ్యక్షులు ముమ్మడిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల విక్రయదారులకు కౌన్సెలింగ్

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు సబ్ డివిజన్ ఏఎస్పీ ప్రేరణ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొద్దుటూరు వన్‌టౌన్, టుటౌన్, త్రీటౌన్ సీఐలు మోడంపల్లి బైపాస్ రోడ్డు వద్ద వరలక్ష్మి అపార్ట్‌మెంట్ వారి ఖాళీ ప్రదేశంలో దీపావళి పండగ సందర్భంగా టపాసుల విక్రయ షాపులను పరిశీలించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. టపాసుల విక్రయాల పట్ల, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేంద్రాల వద్ద నీటి ట్యాంకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## వెలిగల్లు రూపకర్త రాజగోపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ నేడే

**రాయచోటి.అక్టోబర్ 19 ప్రభాతవార్త**



వెలిగల్లు ప్రాజక్టె రూపకర్త మాజీ మంత్రి కీ.శే.ఆర్.రాజగోపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ గురువారం ఉదయం గాలివీడు మండలం ఆర్.ఆర్.జూనియర్ కళాశాల ఆవరణంలో జరుగుతుంది. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి రాజకీయ విశేషాలు క్లుప్తంగా ఇలా ఉన్నాయి. రాజగోపాల్‌రెడ్డి 1933న లక్కిరెడ్డిపల్లె మండలం రెడ్డివారిపల్లెలో జన్మించి ఇంజనీర్‌గా పనిచేసి తర్వాత రాజకీయాలలో ప్రవేశించి 5సార్లు ఎమ్మెల్యే అయ్యారు. పివి నరసింహారావ్, ఎన్‌టిరామారావ్ మంత్రి వర్గంలో పనిచేశారు. 1972లో జై ఆంధ్ర ఉద్యమమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1959లో రాజకీయం ప్రవేశం చేసిన రాజగోపాల్ రెడ్డి 1962లో తొలిసారిగా లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పొందారు. 1967 లో కాంగ్రెస్ తరపున లక్కిరెడ్డి పల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 1972లో రెండవసారి కూడా విజయం సాధించి పివి నరసింహారావ్ మంత్రి వర్గంలో పనిచేశారు. 1977లో జనతా పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 1983లో తెలుగుదేశం పార్టీలో చేరి ఆపార్టీ తరపున విజయం సాధించారు. 1985లో కూడా గెలుపొంది ఎన్టీరామారావ్ మంత్రి వర్గంలో స్థానం పొందారు. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో విభేదించి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డితో జతకట్టి ఆతదనాంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 5వ సారి ఎమ్మెల్యే అయ్యారు. 1994లో మరోసారి పోటీ చేసినను పరాజయం పొందారు. అప్పటి నుంచి క్రియాశీల రాజకీయాలకు ఆయన దూరంగా ఉన్నారు. 2013 సెప్టంబర్ 18న ఆర్.రాజగోపాల్ రెడ్డి మరణించారు. ఈయన జ్ఞాపకార్ధం జయంతి రోజు సందర్భంగా ఆయన కుమారులు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి మరియు ఆర్.శ్రీనివాసులు రెడ్డిలు విగ్రహావిష్కరణ చేస్తున్నారు. రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం ఆర్ ఆర్ జూనియర్ కళాశాల ఆవరణంలో గురువారం ఉదయం 11 గంటలకు ఆర్.రాజగోపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణకు నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఒంటిమిట్టలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఖాతరు చేయని అధికారులు

### వాలంటీర్‌లే నేరుగా రంగప్రవేశం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త**

శాసనమండలి ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఒంటిమిట్ట మండలంలో అధికారులు ఖాతరు చేయడంలేదని రాష్ట్ర కల్లు గీత ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. నేరుగా వాలంటీర్‌లే రంగంలోకి దిగి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వివరాలు ఇవ్వాలంటూ ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో వాలంటీర్ల ప్రమేయం ఉండకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించినా ఒంటిమిట్ట మండలంలో అధికారులు వారినే విధి నిర్వహణకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారించి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమంలో కూడ వాలంటీర్‌లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అధికారులు అమలు చేయకపోతే నేరుగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**కాశినాయన, అక్టోబరు 19 ప్రభాతవార్త**

నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన ఎల్‌సిడిసి శిక్షణ, వ్యాధులపై అవగాహన కార్యక్రమం డా॥ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఆశా కార్యకర్త, వాలంటీర్లు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 2900 జనాభాకు 4500 సస్పెక్టడ్ కేసులను గుర్తించడం జరిగిందని, నిర్దేశించిన జనాభాలో మొత్తం జనాభాను సర్వే చేసి జనాభా మిస్సింగ్ లేకుండా చూసుకోవాలని, రాగి రంగు మచ్చలు, స్పర్శ లేని పొడల గురించి మొదటి దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం లేకుండా పేషెంట్లను రక్షించుకోవచ్చని, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాని ్న విజయవంతం చేయాలని డా॥ ప్రశాంతి కోరారు.

## అక్టోబరు 21, 22 తేదీల్లో మండల స్థాయి క్రీడల పోటీలు

**చిట్వేలి, అక్టోబరు 19 ప్రభాతవార్త**

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రఘురాంరెడ్డి ఆదేశాల మేరకు చిట్వేలి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో అక్టోబరు 21, 22 తేదీల్లో అండర్-17, అండర్-14 క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణమూర్తి సంయుక్త పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరూ అర్హులేనని, ఒక క్రీడాంశంపై ఓ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులతో తమ వ్యాయామ ఉపాధ్యాయులు అక్టోబరు 21 ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని వారు అన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బ్యాట్మింటన్, టెన్నికాయిట్, యోగా లాంటి తదితర క్రీడలు ఉంటాయని వారు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన అభ్యర్థులను కోడూరు నియోజకవర్గస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వారు అన్నారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**బద్వేలు అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు గాను అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మున్సిపాలిటీ టీడీపీ 25వ వార్డు ఇన్‌ఛార్జ్ నాగిరెడ్డి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం వార్త విలేకరితో నాగిరెడ్డి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్లుగా అర్హులైన వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు సెకండరీ స్కూళ్ళల్లో మూడేళ్లు పూర్తయిన ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు నమోదు చేసుకొని అభివృద్ధికి అండగా నిలిచే వ్యక్తినే ఎన్నుకోవాలన్నారు.

## ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ మెడికల్ ఆఫీసర్

**రాజుపాళెం, అక్టబర్19,ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుదవారం జిల్లా అడిషనల మెడికల మరియు హెల్త్ ఆపీసర్ డాక్టర్,ఖాధర్‌వల్లి తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని వసతులను,నిర్వహణ రికార్డులను,పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆరోగ్యకేంద్రంలోని మెడికల్ అధికారులతో,సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు.ముఖ్యంగా గ్రామాలలో టి.బి, కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని మెడికల్ అధికారితో పరీక్షలు చేయించాలని తెలిపారు.ఆరోగ్యసిబ ందికి కేటాయించిన టార్గెట్‌లను పూర్తి చేయాలని తెలిపారు.గ్రామాలలో ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మంజుల, నిఖిల, విక్టర్ ,పిజియోథెరపిస్టు శివశంకర్ ప్రసాద్, మరియు పార్వతమ్మ,విమల,శివశంకర్‌రెడ్డి,రవిశంకర్‌రాజు,లక్ష్మీనారాయణ ఆరోగ్య సిబ్బంబది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూళన ప్రాణాల పరిరక్షణ

### - ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి



వ్యర్థాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం.

**బద్వేలు అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :**

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూళన ప్రాణాల పరిరక్షణ అని ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ యోజన క్రీడా మంత్రి శాఖ ప్రతిపాదించిన స్వచ్ఛ భారత్ 2.0 కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌బివిఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లి పాలలో సహితం ప్లాస్టిక్ కణాలు ఉండి తల్లీ, బిడ్డకు అత్యంత ప్రమాదకరమైన జబ్బులకు గురి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు డా॥ యం.దొరస్వామి నాయక్, సి.హెచ్.ఈశ్వరయ్యలతో పాటు అద్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని రోడ్డు పై ఉన్న వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను తొలగించారు.

## టపాసుల అంగళ్ల యజమానులకు తగు సూచనలు

**పోరుమామిళ్ళ రూరల్, ఆక్టోబర్ 19ప్రభాతవార్త:**



స్థానిక పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ విజయకుమారి, ఎస్ఐ హరిప్రసాద్, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు టపాసుల యజమానులకు సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఇదే తరుణంలో టౌన్‌లో ఉండబడిన టపాసుల గోడౌన్లను చెక్ చేయడం జరిగింది.

















